IndiaFirst
LIFE INSURANCE

**Publication: Vaartha** **Date: Friday, 21st November, 2014**

**Edition: Vijayawada**

# "హ్యాపీ ఇండియా"ను ఆవిష్కరించిన ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏ5

- యువ పరివర్తకులను గుర్తించేందుకు, వాస్తవికతలోకి పరిపక్వ ఆలోచనలు
- విద్య, ఆరోగ్యం, శక్తి ఆదా, భద్రత, ఆర్థిక చేకూర్పుపై దృష్టి
- 15 నగరాల్లో 500కు పైగా పాఠశాలలకు చేరిక
- మొత్తం గ్రాంటు రూ.12,50,000
- బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు ఆంధ్రా బ్యాంక్‌లచే మద్దతు

విజయవాడ :వినూత్న యోచనలతో కూడిన మరియు మార్పును తీసుకువచ్చే తపన ఉన్న యువ పరివర్తకులను గుర్తించడం లక్ష్యం గా ఇండియా ఫస్ట్ జీవిత బీమా సంస్థ 'హ్యాపీ ఇండియా' ఆవిష్కారాన్ని ప్రకటించింది. కంపెనీ ఐదో వార్షికోత్సవంలో భాగంగా 11-16 ఏళ్ళ లోపు పిల్లల కోసం ఉద్దేశించిన సామాజిక మార్పు కార్యక్రమం ఇది.

కంపెనీ ఐదో వార్షికోత్సవంలో ఈ కార్యక్రమాన్ని ఇండియా ఫస్ట్ జీవిత బీమా సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ మోహిత్ రోచ్‌నాలి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ మోహిత్ రోచ్ నాలి మాట్లాడుతూ, "దేశానికి సేవ చేయ డంలో ఐదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా హ్యాపీ ఇండియాను ప్రవేశపెట్టడం మాకెంతో ఆనందాన్ని కలిగిస్తోంది. భారతదేశం మార్పు పవనాలకు సాక్ష్యంగా నిలుస్తోంది. నూతన ప్రభుత్వం ఇప్పటికే భారతదేశాన్ని మెరుగ్గా తీర్చిదిద్దేందుకు, 'మేక్ ఇన్ ఇండియా' మొదలుకొని 'స్వచ్ఛ్ భారత్ అభియాన్' వరకు వరుసగా పలు చర్యలను ప్రవేశపెట్టింది. మార్పును కోరుకోవడం కాకుండా మార్పును సృష్టించడం ద్వారా ఈ మార్పులో భాగస్వాము లయ్యే అవకాశం ఇప్పుడు లభిస్తోంది.యువ పరివర్తకుల కోసం అన్వే షణను హ్యాపీ ఇండియా లక్ష్యంగా చేసు కుంది. వారి యొక్క 'మార్పు కోసం ఆలోచన' లను అమలు చేయడంలో వారికి అండగా నిలువనుంది. 15 నగరాల్లో 500కు పైగా పాఠశాలల్లో 20,000 మంది విద్యార్థులను ఇందులో పాల్గొనేలా చేయడం దీని లక్ష్యం.తమను వేధిస్తున్న సామాజిక సమస్యలను యువత గుర్తించి ఆయా అంశాలను వారు ఎలా పరిష్కరించాలనుకుంటున్నార నేది ఈ కార్యక్రమంలో ప్రధానాంశం. ఇలా వచ్చిన ఆలోచనల్లో 25 అత్యు త్తమ 'ఐడి యాస్ ఫర్ ఛేంజ్' అంశాలకు ఒక్కో దానికి రూ.50,000 అందిస్తూ, ఆ యువత కలగన్న మార్పును వారు సృష్టించేందుకు ఒక అవకా శాన్ని ఇండియా ఫస్ట్ లైఫ్ అందించనుంది. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా బ్యాంక్ అండగా నిలుస్తున్నా యి. మదింపు, ప్రాసెస్ అథెంటికేషన్ లాంటి వన్నీ నాలెడ్జ్ పార్ట్‌నర్స్ అయిన కేపీఎంజీ చూడనుంది."మా ప్రయత్నం కూడా అంతా భవి ష్యత్తు తరాన్ని జాతి నిర్మాణ కార్యకలాపాల్లో భాగస్వాములగా చేయడం. వందలాది పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో, ఇండియాఫస్ట్ చేస్తున్న ఈ చిన్ని ప్రయత్నం జాతి ఒక గొప్ప ముందడుగు కాగలదని మేము భావిస్తున్నాం" అని శ్రీ రోచ్‌నాలి అ న్నారు.మార్పు కోరే ఈ 25 అత్యుత్తమ ఆలోచనలు అన్నీ కూడా యావత్ అమలు దశలో పరిశ్రమ నిపు ణులు, వినూత్న ఆవిష్క ర్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, రచయితలు మెంటర్లుగా దిశానిర్దేశం పొందుతాయి. ఇలా సహకరించే వారిలో హిందూజా హాస్పిటల్ సీఈఓ ప్రమోద్ లెలె, హెచ్‌టీ మీడియా సీనియర్ ఎడిటర్ తమల్ బంధోపాధ్యాయ వంటి ప్రముఖులు ఉన్నారు. ఇండియాఫస్ట్ ఫిబ్రవరిలో హ్యాపీ ఇండియా జాతీయ సదస్సును నిర్వహించ నుంది. ఈ సందర్భంగా ఈ 25 ప్రాజెక్టుల నిర్వాహకులు తమ ప్రాజెక్టులను కార్పొరేట్ ప్రముఖులు, వివిధ రంగాల్లో పేరొందిన వారు, మీడియాకు ప్రదర్శిస్తారు.ఈ విద్యార్థుల ప్రయత్నాలన్నీ కూడా 'యంగ్ ఛేంజ్ మేకర్స్'లో ముద్రించ బడు తాయి. ఇండియాఫస్ట్ మరియు సృష్టి పబ్లిషర్స్ కలసి దీన్ని ముద్రించనున్నాయి. ఆయా ఆలో చనలపై మెంటర్ దృక్పథం కూడా ఇందులో చోటు చేసుకోనుంది. ఆ ఆలోచన అమలు సమాజంపై చూపే ప్రభావం, హ్యాపీ ఇండియా నిర్మాణంలో ఆ ఆలోచన చూపే ప్రభావం లాంటివన్నీ కూడా ఇందులో చోటు చేసు కోనున్నాయి. ముగ్గురు లేదా నలుగురు చొప్పున విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చు. www.happyindia.indiafirstlife.com కు లాగ్ అయి లేదా happyindia@indiafirstlife.comకు మెయిల్ చేయడం ద్వారా పాఠశాలలు ఇండియాఫస్ట్‌తో కనెక్ట్ కావచ్చు.

సంపాదకులకు గమనిక:

దశలు

దశ 1 పేర్ల నమోదు

దశ 2 ఆలోచన దాఖలు: ప్రముఖంగా నిలిచిన మొదటి 10 శాతం ఐడియాలు తదుపరి దశకు చేరుకుంటాయి.

దశ 3 ప్రాజెక్ట్ ఐడియా ప్రజంటేషన్: 25 అత్యుత్తమ ప్రాజెక్టు ఐడియాలకు ఒక్కో దానికి రూ.25,000 గ్రాంటు

దశ 4 ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ : 40 రోజులు

దశ 5 జాతీయ సదస్సు

ముఖ్యమైన తేదీలు:

ఎన్‌రోల్‌మెంట్‌కు చివరి తేదీ: డిసెంబర్ 8, 2014

ఐడియా దాఖలుకు సబ్‌మిషన్: డిసెంబర్ 10, 2014

ప్రాజెక్ట్ ఐడియా ప్రజెంటేషన్ : డిసెంబర్ 20, 2014

తుది 25 ప్రాజెక్టుల వెల్లడి : డిసెంబర్ 22, 2014

జాతీయ సదస్సు: ఫిబ్రవరి 7, 2015

ఇండియాఫస్ట్ జీవిత బీమా సంస్థ గురించి:

ముంబై ప్రధాన కేంద్రంగా రూ.475 కోట్ల పెయిడప్ మూలధనంతో, భారతదేశానికి చెందిన యువ జీవిత బీమా సంస్థ ఇది. భారతదేశానికి చెందిన రెండు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులైన బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా బ్యాంక్‌లు బ్రిటన్‌కు చెందిన రిస్క్, వెల్త్, ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ లీగల్ & జనరల్‌తో కలసి దీన్ని ఏర్పాటు చేశాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా దీనిలో 44 శాతం వాటా కలిగి ఉంది. ఆంధ్రా బ్యాంక్ 30 శాతం, లీగల్ అండ్ జనరల్ 26 శాతం వాటా కలిగి ఉన్నాయి.

సరళమైన, అర్థం చేసుకునేందుకు సులభమైన ఉత్పాదనలతో గుణాత్మక తేడా కనబర్చగలమని ఇండియా ఫస్ట్ విశ్వసిస్తోంది.

నేడు ఇండియా ఫస్ట్ లైఫ్ 1000కి పైగా నగరాలు, పట్టణాల్లో 6000 పార్ట్‌నర్ బ్యాంక్ శాఖల ద్వారా ఉనికి కలిగి ఉంది. కంపెనీ 2014 సెప్టెంబర్ 30 నాటికి 2.7 మిలియన్లకు పైగా జీవితాలకు రూ.7.5 కోట్ల ఏయూఎంలతో బీమా కల్పించింది.

ఇప్పటి వరకూ జరిగిన ప్రయాణం:

- శరవేగంగా వృద్ధి చెందుతున్న బీమా కంపె నీల్లో ఇది ఒకటి. ప్రైవేటు బీమా సంస్థల్లో 23వ స్థానం నుంచి 8వ స్థానానికి చేరుకుంది.
- 2013-14 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి, పరిశ్రమ ప్రమాణాలను అధిగమించి, నూతన బిజినెస్ ప్రీమియంలో 28 శాతం వృద్ధి సాధించింది.
- రూ.7,500 కోట్ల ఏయూఎం - సుపీరియర్ రిస్క్ అడ్జెస్టెడ్ రిటర్న్స్‌కు తగినట్లుగా. సూచీల నిరంతర మెరుగైన పనితీరు.
- 2.7 మిలియన్లకు పైగా జీవితాలకు రక్షణ
- 1000కిపైగా నగరాలు, పట్టణాల్లో 6000 టచ్ పాయింట్లతో నెట్‌వర్క్
- 5 ఏళ్ళ స్వల్పవ్యవధిలోనే వరుసగా మూడుసార్లు సెలెంట్ ఏషియా అవార్డులతో పాటుగా మొత్తం 31 అవార్డులు
- టాప్ 100 గ్రేట్ ప్లేసెస్ టు వర్క్‌లో ర్యాంక్

గమనిక:

1. నూతన బిజినెస్ ప్రీమియంలకు సంబంధించి ప్రైవేటు జీవిత బీమా సంస్థల్లో 8వ స్థానం. ఐఆర్‌డీఏ వెబ్‌సైట్ ప్రకారం.
2. రూ.7,500 కోట్ల ఏయూఎం మరియు 2.7 మిలియన్ల జీవితాలు - 2014 సెప్టెంబర్ 30 నాటికి.